క్లుప్తంగా

అవగాహన ర్యాలీ నిర్వహణ



గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

టెక్కలి రూరల్: జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకంపై కొఖసుల కొత్తూరు పంచాయతీలో అవగాహన ర్యాలీ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ సర్పంచ్ మెర్రి శంకరరావు మాట్లాడుతూ.. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె.చంద్రరావు, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

ఘన స్వాగతం



టెక్కలి: వైవీ సుబ్బారెడ్డికి స్వాగతం పలుకుతున్న దువ్వాడ వాణి తదితరులు

టెక్కలి: సామాజిక న్యాయ బస్సుయాత్రకు సంబంధించి ఇచ్ఛాపురంలో నిర్వహించిన ముందస్తు సమావేశానికి వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర రీజనల్ ఇన్‌చార్జి వై.వి.సుబ్బారెడ్డి బుధవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు టెక్కలి నియోజకవర్గం నాయకులు స్వాగతం పలికారు. వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దువ్వాడ వాణి, మాజీ కేంద్రమంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, సంతబొమ్మాళి జెడ్పీటీసీ పాల వసంత్ రెడ్డి, పీఏసీఎస్ చైర్‌పర్సన్ సత్తారు సత్యం, వైఎస్సార్‌సీపీ నాయకులు సంపతిరావు రాఘవరావు, డాక్టర్ దువ్వాడ హైందవితో పాటు నియోజకవర్గంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులంతా స్వాగతం పలికి సన్మానించారు.

సొసైటీలకు సబ్సిడీ రుణాలు



చిన్నారావును సన్మానిస్తున్న దృశ్యం

పలాస: గొర్రెలు, మేకలు పెంపకందారుల సొసైటీలకు 50 శాతం సబ్సిడీ రుణాలను ప్రభుత్వం అందిస్తోందని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా చైర్మన్ రాపాక చిన్నారావు తెలియజేశారు. మండలంలోని గురుదాసుపురం పంచాయతీలో ఆయనను యాదవ కులానికి చెందిన గొర్రెలు కాపరులు బుధవారం సత్కరించారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ జినగ లోకేశ్వరి, పాలిన కృష్ణారావు, జినగ శ్యామల, నరిసింహమూర్తి, పురుషోత్తం, తాతారావు పాల్గొన్నారు.

ఆదర్శనీయుడు సత్యం

వజ్రపుకొత్తూరు రూరల్: 20 ఏళ్ల ప్రాయంలోనే ఉద్యమ బాటపట్టిన కొల్లి సత్యం ఆదర్శనీయుడని సీపీఎం పార్టీ సీనియర్ నాయకుడు బమ్మిడి శ్రీరాములు అన్నారు. మండలంలోని నగరంపల్లిలో బుధవారం సీఐటీయూ నాయకుడు నెయ్యిల మోహన్ అధ్వర్యంలో సత్యం సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బి.రామకృష్ణ, ఎస్.ఈశ్వరమ్మ, రాజు, టి.భాస్కరరావు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న యువకులు

కాశీబుగ్గ: స్థానిక సీతారామ ఆలయం ఆవరణలో యువతరం సేవా సమితి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం బుధవారం నిర్వహించారు. దీనిలో భాగంగా 30 మంది యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో యువతరం సేవా సమితి అధ్యక్షుడు చింత మురళి, ఇంచార్జీలు గున్న వెంకటరమణ, జ్యోతి, ఆర్‌ఎంపీ బత్తిని రమేష్, ధనరాజు, సచిన్ స్పోర్ట్స్ హేమలత తదితరులు పాల్గొన్నారు.

సేవలు గుర్తు చేసుకోవాలి

సోంపేట: దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన వీరుల సేవలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అన్నారు. నా మట్టి నా దేశం కార్యక్రమంలో భాగంగా సోంపేటలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బి.వెంకటరమణ, ఏపీవో ప్రమీల, ఈవోపీఆర్డీ వెంకట్రావు, ఏపీఎం రమణమ్మ, ఈవో వరప్రసాద్ పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం నేడు

ఇచ్ఛాపురం రూరల్: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని గురువారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఎం.ఈశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్న సమావేశానికి మండల స్థాయి అధికారులు, సభ్యులు హాజరవ్వాలని కోరారు.

వైభవం.. కొత్తమ్మ ఉత్సవం



కొత్తమ్మ తల్లి ఆలయం వద్ద భక్తుల రద్దీ



సబ్ కలెక్టర్ నూరుల్ కమర్‌కు అమ్మవారి ఫొటో, ప్రసాదం అందజేస్తున్న దృశ్యం



ఆలయంలో సత్యసాయి భక్తుల భజనలు



అలరించిన టీవీ ఆర్టిస్టుల డాన్సులు

కొత్తమ్మ తల్లి ఉత్సవాలు రెండో రోజైన బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి. అమ్మవారిని సుమారు లక్షమంది భక్తులు దర్శించుకున్నారు. ఉత్సవాల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ, అధికార యంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లు చేయడంతో దర్శనాలు సజావుగా సాగాయి. గ్రామంలో భక్తులు తాకిడి ఎక్కువగా ఉండడంతో పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఆలయం వద్ద తాగునీరు, వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఎస్పీ జీఆర్ రాధిక, టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ అమ్మవారిని దర్శించుకున్నారు.

– కోటబొమ్మాళి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ
- బారువలో గడప గడపకూ మన ప్రభుత్వం



లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న విజయ

సోంపేట: వైఎస్సార్‌సీపీ హయాంలో రాష్ట్రంలోని అర్హులందరికీ నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండలంలోని బారువ 1, 2 సచివాలయాల పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. దీనిలో భాగంగా ప్రతి ఇంటికీ వెళ్లి గత నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రతీ కుటుంబానికి అందాలనేదే ప్రభుత్వ సంకల్పమన్నారు. రాష్ట్ర అభివృద్ధి గురించి నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రికి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ యర్ర రజనీ, వైస్ ఎంపీపీ గురాల శ్రీను, ఉప సర్పంచ్ పెద్దింటి రాజేశ్వరరావు, ఎంపీటీసీలు మద్ది సునీత, తామాడ పద్మావతి, పార్టీ నాయకులు అమర లోకనాథం, మేరుగు తిరుపతిరెడ్డి, కర్రి సత్యం, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి

- మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు



విద్యార్థులకు మొమెంటోలు అందజేస్తున్న మంత్రి సీదిరి

కాశీబుగ్గ: విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆకాంక్షించారు. పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలకు బుధవారం ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత నెరవేర్చిందని తెలియజేశారు. విద్యార్థులు సివిల్స్, గ్రూప్1, 2 లాంటి ఉన్నతమైన ఉద్యోగాలకు అర్హత సాధించాలన్నారు. మధ్య తరగతి, పేద తరగతి విద్యార్థుల ఉన్నత చదువులకు ప్రభుత్వం జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన వంటి పథకాలు అందిస్తోందని వెల్లడించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.గోవిందమ్మ మాట్లాడుతూ ఈ కొత్త కాలేజీకు కొత్త భవనము మంజూరు చేయమని కోరగా, వీలైనంత త్వరగా మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, వైఎస్సార్‌సీపీ టౌన్ అధ్యక్షుడు సనపల సింహాచలం, వార్డు ఇన్‌చార్జి తూముల శ్రీను, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటమోహన్ తదితరులు పాల్గొన్నారు.

సాగునీరు అందించి ఆదుకుంటాం

- మంత్రి బొత్స సత్యనారాయణ



మంత్రి బొత్సకు సమస్యలు వివరిస్తున్న పేరాడ తిలక్

నందిగాం: వంశధార ఎడమ ప్రధాన కాలువ ద్వారా సాగునీరు అందించి రైతులను ఆదుకుంటామని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఇచ్ఛాపురంలో ఉత్తరాంధ్ర బస్ యాత్ర సమీక్ష సమావేశానికి వెళ్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ, ఉత్తరాంధ్ర పరిశీలకుడు, రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్‌లను రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయం వద్ద నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, వైస్ ఎంపీపీ సువ్వారి వసంత్ తదితరులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. నందిగాం మండలంలోని నెలకొన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వంశధార సాగునీరు రాకపోవడంతో సుమారు 5వేల ఎకరాల్లో పంట ఎండిపోతోందని, ఆరు ముఖ్యమైన రహదారుల పనులను కాంట్రాక్టర్ చేపట్టడం లేదని విన్నవించారు. స్పందించిన మంత్రి బొత్స సత్యనారాయణ సాగునీరు కోసం వంశధార అధికారులు, కలెక్టర్‌తో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామన్నారు. అలాగే రహదారుల కాంట్రాక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి పెండింగ్‌లో ఉన్న రహదారులు పూర్తి చేయాలని ఆదేశించారు.

పరుగు పోటీల్లో కొర్లాం విద్యార్థికి కాంస్యం



కాంస్య పతకం సాధించిన మహేష్

కాశీబుగ్గ: తెలంగాణ రాష్ట్రం వరంగల్‌లో జరిగిన 34వ సౌత్‌జోన్ పోటీల్లో 10వేల మీటర్ల పరుగులో సోంపేట మండలం కొర్లాం గ్రామానికి రాంబుడ్డి మహేష్ అండర్–20 విభాగంలో కాంస్య పతకం సాధించాడు. ఇంటర్మీడియట్ సెకెండియర్ చదువుతున్న మహేష్ పలాస ప్రభుత్వ మైదానంలో అథ్లెటిక్ కోచ్ కొఖతల రామారావు వద్ద శిక్షణ పొందుతున్నాడు. మహేష్‌ను కోచ్‌తో పాటు తల్లిదండ్రులు, పలాస, సోంపేటకు చెందిన ప్రముఖులు అభినందనలు తెలిపారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి జంట పట్టణాలను కలిపే కేటీ రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. దీనిలో భాగంగా గురువారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్‌ను నిలిపివేయనున్నట్లు లైన్ ఇన్‌స్పెక్టర్ గార రాజారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పలాస ఈఆర్వో కార్యాలయం నుంచి ఈఈ జి.ప్రసాదరావు ఇచ్చిన ఆదేశాల ప్రకారం పలాసలో జీడిపిక్క బొమ్మ, అన్నపూర్ణ ఆశ్రమం, ఉదయపురం, ఫిష్ మార్కెట్, రెడ్డిక వీధి, ఉల్లాసపేట తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ప్రధాన కార్యదర్శిగా పాలవలస

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ కాశీబుగ్గ కోవెలవీధికి చెందిన పాలవలస వైకుంఠరావు జిల్లా బీజేపీ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు పార్టీ కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు వివరాలు బుధవారం వెల్లడించారు. తనపై నమ్మకముంచిన బీజేపీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

సంక్షిప్తంగా...

ప్రతి గడపలో సంతోషాలు



సంక్షేమ పథకాలు వివరిస్తున్న దువ్వాడ వాణి

టెక్కలి రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ప్రతి గడపలో సంతోషాలు వెల్లివిరుస్తున్నాయని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. మండలంలోని పాతనౌపడ గ్రామంలో బుధవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ దల్లి సంధ్యారాణి, ఎంపీటీసీ అప్పలరెడ్డి, నాయకులు డాక్టర్ హైందవి, డి.లోకేశ్వర్ రెడ్డి, యోగేశ్వర్ రెడ్డి, మోహన్, ఆర్.మురళి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నాటి ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధి చినబాడం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1989 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో బుధవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి విషయాలను నెమరువేసుకొని ఆనందంగా గడిపారు. అనంతరం నాటి ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో వెంకటాచలం, కవిటి హరి, అజయ్, తమ్మినేని తిరుపతిరావు, కన్యాకుమారి, తిరుపతమ్మ, రమణమ్మ, భారతి తదితరులు పాల్గొన్నారు.

'యూనివర్సిటీ' ఒక సందేశాత్మక చిత్రం



యూనివర్సిటీ చిత్రాన్ని వీక్షిస్తున్న ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం అర్బన్: యూనివర్సిటీ ఒక సందేశాత్మక చిత్రమని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. స్నేహచిత్ర పిక్చర్స్ బ్యానర్‌పై సినీహీరో ఆర్.నారాయణమూర్తి నిర్మాతగా, దర్శకత్వం వహించిన చిత్రం యూనివర్సిటీని బుధవారం రాత్రి వీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటువంటి సినిమాలను బ్రతికించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చిత్రం ద్వారా విద్యార్థులకు, సమాజానికి నారాయణమూర్తి ఒక సందేశం ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు. ధర్మానతో పాటు కిన్నెర థియేటర్ మేనేజర్ వరప్రసాద్, పాటు అంబేడ్కర్ యూనివర్సిటీ విశ్రాంత ఆచార్యులు గుంట తులసీరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు మండవిల్లి రవి, ఊన్న నాగరాజు, గొండు కృష్ణమూర్తి, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు రక్ష.. జగనన్న ఆరోగ్య సురక్ష

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేద ప్రజలకు రక్షణగా నిలుస్తోందని వక్తలు పేర్కొన్నారు. బుధవారం ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో వైద్య శిబిరాలు నిర్వహించారు. వైద్య నిపుణులు హాజరై గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



కాశీబుగ్గ: పలాసలో పౌష్టికాహారాన్ని పరిశీలిస్తున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు



మందస: సువర్ణాపురంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం



కవిటి: డి.గొనపపుట్టుగ గ్రామంలో...



టెక్కలి: పాతనౌపడ గ్రామంలో...



సంతబొమ్మాళి: మలగాం గ్రామంలో...



నందిగాం: కవిటి అగ్రహారంలో...



పలాస: అమలకుడియా గ్రామంలో...



ఇచ్ఛాపురం రూరల్: అరకభద్ర గ్రామంలో...



సోంపేట: ఉప్పలాం పంచాయతీలో...



కంచిలి: మకరాంపురం గ్రామంలో...



వజ్రపుకొత్తూరు: పీఎంపురం గ్రామంలో...